# వర్సేల్స్ సంధి

ఐ.ఎల్.ఎన్.చంద్రశేఖర్ రావు

చరిత్రఅధ్యాపకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల

రాజంపేట, కడప జిల్లా.

## యుద్ధం (1914–18):

రెండు దశలు

## మొదటిదశ (1914–17):

- జర్మనీ తూర్పున రష్యాతో–పడమర ఫ్రాన్స్‌తో పోరాటం
- పారిస్ ఆక్రమణకు జర్మనీ విఫలయత్నం
- 1916లో టానన్ బర్గ్ యుద్ధంలో రష్యా ఓటమి

- టర్కి జర్మనీ కూటమిలో ప్రవేశం
- ఇంగ్లాండ్ దాడి మెసపటోమియా, పాలస్తీన, సైప్రస్, ఈజిప్ట్‌ల స్వాధీనం
- ఆడ్రియాటిక్ తీరాన్ని ఆశించిన ఇటలీ
- జర్మనీ కూటమి నుంచి వైదొలగి ఇంగ్లాండ్ కూటమిలో ప్రవేశం
- రష్యాలో విప్లవం–1917లో జర్మనీతో బ్రెస్ట్‌లిటావస్క్‌సంధి యుద్ధనవిరమణ

- జర్మనీ విజృంభణ
- జర్మనీ సాయుధనౌక ఎమ్డన్ ఇంగ్లాండ్ నౌకలపైదాడి–తీవ్రమైననష్టం
- "లూసిడేనియా" ఇంగ్లాండ్ నౌక జర్మన్‌ల చేత ముంచివేత–అమెరికన్లమృతి
- అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రవేశం

## రెండవ దశ (1917-18):

- "ప్రజాస్వామ్య పరిరక్షణకు యుద్ధంలో చేరుతున్నాను" -ఉడ్రోవిల్సన్, అమెరికా అధ్యక్షుడు



- మిత్రరాజ్యాల బలం పెరిగింది
- వెర్డన్, సోమ్‌నదీ యుద్ధంలో జర్మనీ ఓటమి
- ఆస్ట్రియా, టర్కీ, బల్గేరియాలు ఓటమి-లొంగుబాటు

-జర్మనీలో సైనిక సంక్షోభం

-చక్రవర్తి హాలెండుకు పలాయనం

- 1918 నవంబర్ 11న
  జర్మనీ, యుద్ధ విరమణ

- మొదటి ప్రపంచయుద్ధం
  ముగిసింది.



## యుద్ధ స్వరూపం:

- ప్రపంచ చరిత్రలో నూతన శకానికి నాంది
- నూతన ఆయుధాలు, విషవాయువులు, మర ఫిరంగులు విమానాలు ఉపయోగం.
- గోతులు త్రవ్వటం, మందు పాత్రలు ఏర్పరచడం, సముద్రాల్లో జలాంతర్గముల ఉపయోగం

## యుద్ధ స్వరూపం:

- సైనిక, సామాన్య జన వివక్షత లేకుండా బాంబులు
- అపారమైన ధన, జననష్టం
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రప్రభావం

# మిత్రరాజ్యాల విజయానికి కారణాలు:

1. ఇంగ్లాండ్ నౌకాధిపత్యం, ఆర్థిక ఔన్నత్యం
2. ఇంగ్లాండ్ అధినివేశ రాజ్యాల సహాయం
3. అమెరికా చేరిక
4. ఇటలీ మిత్రరాజ్యాల్లో చేరిక
5. 1917 లో రష్యావిప్లవం-విప్లవ భావాలు జర్మనీలో వ్యాప్తి-చక్రవర్తి పరిపాలనా ప్రతిష్ట సడలిపోవడం
6. ఏకైక నాయకత్వం

# వర్సేల్స్ సంధి (1919):

- 1918 నవంబర్ 11న యుద్ధ విరమణ చేసుకున్న దేశాలు 1919 జూన్ 28న శాంతి కోసం వర్సేల్స్‌లోని అద్దాల హాలులో సమావేశం
- "వర్సేల్స్ సంధి"



- ఇంగ్లాండ్ - లాయిడ్ జార్జి

ఫ్రాన్స్ - క్లెమింగో

అమెరికా - ఉడ్రోవిల్సన్

ఇటలీ - ఆర్లెండ్ హాజరు

- ఆస్ట్రియాతో సెయింట్ జర్మన్

బల్గేరియాతో న్యూవిల్లీ

టర్కీతో సెవర్స్ సంధులు

# ఉడ్రోవిల్సన్ 14 సూత్రాలు:



1. దేశాలు రహస్యంగాకాక బహిరంగంగా ఒప్పందాలు చేసుకోవాలి.
2. అన్ని దేశాలకు స్వేచ్ఛా సముద్రయాన హక్కులు వుండాలి.
3. అంతర్జాతీయ వర్తకం నిరాటంకంగా జరగాలి.
4. అన్ని దేశాలు ఆయుధ బలం తగ్గించుకోవాలి.

5. రష్యన్ భూభాగం నుంచి సేనలు ఉపసంహరించుకోవాలి.
6. బెల్జియం యథాతథ స్థితికి రావాలి.
7. వలసలు పొందే హక్కు న్యాయంగా నిర్ణయంకావాలి
8. ఆల్సేస్, లోరైన్‌లు తిరిగి ఫ్రాన్స్‌కుయివ్వాలి.
9. ఇటలీ దేశ సరిహద్దులు నిర్ణయంకావాలి.

10. ఆస్ట్రియా-హంగేరిలోని జాతులకు స్వయం పాలనయివ్వాలి.

11. బాల్కన్ రాజ్యాల జాతీయతను గుర్తించాలి.

12. టర్కీకి శేష సామ్రాజ్య భాగాలతో సార్వభౌమత్వం వుండాలి.

13. పోలెండ్ స్వతంత్ర్య రాజ్యం కావాలి

14. అంతార్జాతీయ శాంతి స్థాపనకు ఒక సంస్థ ఏర్పడాలి.

# వర్సేల్స్ సంధి షరతులు

- ఆల్సేస్, లొరైన్‌లు ఫ్రాన్స్ స్వాధీనం
- రైన్ నదికి ఎడమ వైపున ఉన్న జర్మన్ భూభాగం మిత్ర మండలి స్వాధీనం– 15సం॥–జర్మనీ సైనిక కార్యకలాపాలు చేయరాదు
- సార్‌నదీ లోయ (బొగ్గుగనులు)– ఫ్రాన్స్ స్వాధీనం

- పోలెండ్, డెన్మార్క్‌లకు జర్మనీ నుంచి విముక్తి
- యుపెన్, మాల్మడిలు బెల్జియం స్వాధీనం
- లక్సెమ్ బర్గ్‌పై జర్మనీ అధికారం అంతం
- ష్లెష్‌విగ్ దక్షిణ ప్రాంతం–జర్మనీ

  ఉత్తర ప్రాంతం – డెన్మార్క్

  హోల్‌స్టీన్ – జర్మనీకి ప్రజాభిప్రాయ

  సేకరణ ద్వారా అప్పగింత

- జర్మనీ వలసలు అధిష్టప్రాంతాలుగా ఏర్పాటు ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లపరం
- టాలోలాండ్–ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌ల స్వాధీనం
- డాన్జింగ్ నౌకాకేంద్రం–స్వేచ్ఛానగరం–నానాజాతి సమితి స్వాధీనం
- పోలిస్ కారిడార్ పోలెండ్ స్వాధీనం

- జర్మనీకి చెందిన పసిఫిక్ ప్రాంతదీవులలో భూమధ్యరేఖకు ఉత్తర దీవులు - జపాన్ దక్షిణదీవులు - ఇటలీ స్వాధీనం
- బెల్జియం, పోలెండ్, జెకస్లోవేకియా జాతీయ రాజ్యాలకు జర్మనీ గుర్తింపు
- చైనా, టర్కీ, ఈజిప్ట్, బల్గేరియాలపై హక్కును కోల్పోయిన జర్మనీ

- జర్మనీ యుద్ధ, వర్తక నౌకలు మిత్రరాజ్యాల స్వాధీనం
- భవిష్యత్తులో సైనిక సంఖ్యను పెంచుకోకుండా జర్మనీపై నిషేధం
- జర్మన్‌పై అధిక మొత్తంలో యుద్ధ నష్టపరిహారం విధింపు

## విమర్శ:

- 14 సూత్రాలు సమగ్రంగా అమలు జరగలేదు
- జర్మనీ నిర్బంధానికి మిత్రరాజ్యాలు కాఠిన్యం
- జర్మనీ 1/8 వంతు భుభాగం, 6 1/2 మిలియన్‌ల జనాభాను కోల్పోయింది
- పరిశ్రమలు, పశు సంపద నాశనం
- సైన్య, నౌకాదళాలు తగ్గింపు
- అధిక నష్టపరిహారం

ఆర్థికనష్టం-నిరుద్యోగం, ఆర్థికమారిద్యం ఏర్పడి..చివరకు మిత్రరాజ్యాలపై వ్యతిరేకతకు దారి తీసింది-జాతీయ భావం పెరిగి-ప్రతీకారం తీర్చు కోవాలనే కాంక్ష-చివరకు రెండవ ప్రపంచయుద్ధానికి దారి

## సెయింట్ జర్మన్ సంధి–ఆస్ట్రియా:

- 400 సం॥ విలసిల్లిన ఆస్ట్రియా సామ్రాజ్యం విచ్ఛిన్నం
- జాతీయ సిద్ధాంతాన్ని అనుసరించి వివిధ జాతులకు ప్రత్యేక రాజ్యాల ఏర్పాటు
- జకస్లోవేకియా, యుగస్లావియా, రుమేనియా రాజ్యాల ఏర్పాటు
- ఆస్ట్రియా దేశం కనుమరుగు–చిన్న రిపబ్లిక్‌గా అవతరణ

## న్యూవిల్లీసంధి–బల్గేరియా:

- పశ్చిమ ప్రాంతం–యుగస్లావియాలో విలీనం
- మాసిడోనియా–గ్రీసు స్వాధీనం
- బల్గేరియాకు తీవ్రనష్టం

## సెవర్స్‌సంధి-టర్కీ:

- డార్టినల్స్, బాస్పరస్ జలసంధులు అంతర్జాతీయం
- ఈజిప్ట్, సూడాన్, ట్యూనిస్‌లను వదులుకుంది
- కానిస్టాంటినోపుల్ పరిసరాలు టర్కీ స్వాధీనం
- తీవ్రమైన అసంతృప్తిని కలిగించింది.

ఈ విధంగా మొదటి ప్రపంచయుద్ధం తర్వాత జరిగిన సంధులు ఓడిపోయిన దేశాలకు తీవ్రమైన నష్టాన్ని కలిగించి. ఆ దేశాల్లో జాతీయభావ వృద్ధికి, ప్రతీకారకాంక్షవృద్ధికి కారణమై చివరకు రెండవ ప్రపంచ యుద్ధానికి కారణమయ్యాయి.